తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | పెద్దపల్లి | జగిత్యాల | కామారెడ్డి
మంగళవారం
30 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు



పూల వనంగా .. విద్యుత్ దీపాలకాంతుల వెలుగులో లోయర్ మానేరు డ్యామ్..

గౌరీ మాత ఊరేగింపు ..బతుకమ్మ తెప్పపై ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్..

మహాశక్తి దేవాలయ సన్నిధిలో ఘనంగా సద్దుల బతుకమ్మ.













**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ ఏడు రోజులలో, మరికొన్ని ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు 9 రోజుల్లో జరుగుతున్న క్రమంలో తల్లిగారింట్లో, అత్తగారింట్లో సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించుకునేందుకు మహిళలకు అవకాశం ఉంటుంది. కరీంనగర్ పట్టణం లో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరానంటాయి. సోమవారం పట్టణములోని పలు కూడలిలోని ఆడపడుచులు బతుకమ్మ ఆటపాటలతో మార్మోగాయి. మహిళలు ఉదయం నుండి మార్కెట్లో పలు రకాల పూలను కొనుగోలు చేశారు. వీటిలో ప్రత్యేకంగా తంగేడు, గునక, చిట్టి చామంతి, పట్టు కుచ్చు, బంతి, చామంతి తదితర పూలను కొనుగోలు చేసి నియమ నిష్టలతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మను పేర్చిన పిదప పసుపుతో గౌరమ్మను తయారుచేసి తమ ఇంటిలోని దేవుడి ముందు బతుకమ్మను ఉంచారు. సాయంత్రం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్ని ప్రతిబింబించే విధంగా తమ నిత్య జీవితంలో కష్టసుఖాలను పాటలుగా మార్చి ఆడుతూ పాడారు. మహిళలు పలు కూడళ్లలో గుమి కూడి ఆటపాటలతో సంబరాలు నిర్వహించుకున్నారు. పట్టణంలోని రహదారులన్నీ లోయర్ మానేరు డ్యామ్ లోని బతుకమ్మ తెప్ప వైపు బతుకమ్మలతో మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ తెప్పలో నిమజ్జనం చేశారు. పోయిరా గౌరమ్మ... పోయిరావమ్మా... అంటూ బతుకమ్మలకు ఘనంగా వీడ్కోలు పలికారు. లోయర్ మానేరు డ్యామ్ లో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు. మహిళల రాక కోసం ప్రత్యేక స్వాగత తోరణాలు, కరీంనగర్ టవర్ సర్కిల్, మహాశక్తి దేవాలయం, జ్యోతి నగర్, మంకమ్మ తోట, సంతోష్ నగర్, రామ్ నగర్ నుండి బతుకమ్మ తేప్ప వరకు రహదారిపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. బతుకమ్మలతో వస్తున్న మహిళలపై పూల వర్షం కురిపించారు. నిమజ్జనం వద్ద మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వేదిక ఏర్పాటు చేసి మహిళలు బతుకమ్మలను నిమజ్జనం తీసుకొస్తున్న వారికి ప్రత్యేక ఆహ్వానం పలికారు.



**ఇస్తినమ్మ వాయినం.. పుచ్చుకుంటినమ్మ వాయినం..**

బతుకమ్మలతో నిమజ్జనానికి తరలి వచ్చిన మహిళలు తమ ఇంట్లో తయారుచేసిన గౌరీదేవిని అర్ధించి నిమజ్జన అనంతరం ఆడపడుచులు పసుపు కుంకుమలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. సనాతనంగా వస్తున్న సాంప్రదాయం ఇక నిమజ్జనానికి తమ వెంట తెచ్చుకున్న పిండి పదార్థాలు కూడ ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకున్నారు. లోయర్ మానేరు డ్యామ్ లో బతుకమ్మ నిమజ్జనం చేసిన అనంతరం మహిళలు మహాశక్తి దేవాలయ అమ్మవార్లను దర్శించుకుని ఆలయ ఆవరణలో మహిళలు కోలాటాలు, యువతుల దండియా నృత్యాలు పలువురిని ఆకట్టుకుంది.

**బారి బందోబస్తు... ట్రాఫిక్ మళ్లింపు...**

బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా సోమవారం కరీంనగర్ పట్టణంలో పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పెద్ద ఎత్తున పోలీసులు గస్తీ నిర్వహించారు.

# అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండీ..!

**❑ నేత్రదాత పెండ్లి బుచ్చిరెడ్డి సంస్మరణలో వక్తల పిలుపు ❑ కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం**



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 28 (జనంసాక్షి)** అపోహలు, అనుమానాలు వీడి మరణానంతరం నేత్రదానం చేసి, ఇద్దరికి చూపును ప్రసాధించడానికి అందరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం రామగిరి మండలం రామయ్య పల్లె గ్రామానికి చెందిన పెండ్లి పుచ్చిరెడ్డి రైతు ఇటీవల మృతి చెందగా. కుటుంబ సభ్యులు బుచ్చిరెడ్డి నేత్రాలను దానం చేసి ఇద్దరికి వెలుగులు ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మృతుని నివాసంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నేత్రదాతకు నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూక రమేష్, సాన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఇంటి పెద్దను కోల్పోయిన కోల్పోయిన విషాదంలో కూడా బుచ్చిరెడ్డి నేత్రాలు దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించిన మృతుని, భార్య, కుమారులు పలువురికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అన్ని దానల్లోకెల్ల నేత్రదానం మహా పుణ్యకార్యం అని వివరించారు. లింగమూర్తి నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారి బంధువులలో 20 మంది నేత్ర అవయవ దేహదానాలకి ముందుకు రావడం జరిగిందని వారికి డోనార్ కార్డ్స్ అందించడం జరిగిందని తెలిపారు.. నేత్రదాత కుటుంబ సభ్యులను, నేత అవయవ దేహదానాలకు ముందుకు వచ్చిన వారిని జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు లగిశెట్టిచంద్రమౌళి, మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, రామగిరి మండల అధ్యక్షులు గంట వెంకట రమణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజీనామా సదాశయ బాధ్యులు మహేందర్ రెడ్డి, లగిసెట్టి మధు, ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలి

**వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,సెప్టెంబర్ 29(జనంసాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆశా కార్యకర్తల ద్వారా ప్రసవానికి దగ్గర గా ఉన్న గర్భిణీ మహిళలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రెగ్నెన్సీ గుర్తింపు నుంచి ప్రసూతి వరకు అన్ని దశలలో ప్రభుత్వ వైద్య సహాయం పొందాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, టీకాలు 100% జరిగేలా చూడాలని అన్నారు.ఆర్.బి.ఎస్.కే బృందాల పనితీరును పర్యవేక్షించాలని , పాఠశాలలను నిరంతరం తనిఖీ చేస్తూ పిల్లల ఆరోగ్య స్థితి గతులను రెగ్యులర్ గా చెక్ చేయాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందజేయాలని అన్నారు.ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రతి హెల్త్ సెంటర్ పరిధిలో పక్కాగా జరగాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు టీవీ అనుమానితులను గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు.సబ్ సెంటర్ నిర్మాణ మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణి శ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 29(జనంసాక్షి) :** భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తులు,ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బనావత్ వనజ

**- గ్రూప్ 1 లో ఉద్యోగం సాధించి విధుల్లో చేరారు**



**పెద్దపల్లి,సెప్టెంబర్ 29(జనంసాక్షి) :** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ను ఇటీవల నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి బనావత్ వనజ మర్యాదపూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బి. వనజకు 504.5 మార్కులు, 38వ ర్యాంక్ రావడంతో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక చేయబడి పెద్దపల్లి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది.సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా విధులలో చేరారు.



# గుండె వ్యాధుల నివారణ దినోత్సవంపై అవగాహన

**సత్యసాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** గుండె జబ్బుల పై వివిధ రకాల కార్యక్రమాల ద్వారా అవగాహన ప్రజల్లో ఎలాగైతే తీసుకోస్తున్నారో అదే మాదిరిగా ఆదివారం ప్రపంచ గుండె వ్యాధుల నివారణ దినోత్సవం సందర్భంగా శ్రీ సత్యసాయి మందిరం నుండి భారీ ర్యాలీ పలు వీధుల గుండా నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ రామలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి రోజు అరగంటపాటు నడువాలని సూచించారు. అదే విధంగా ఏమైనా గుండె సమస్యలు ఉన్నట్లయితే డాక్టర్స్ వద్దకి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఏక్కడైన ఉచిత గుండె జబ్బుల శిభిరాల నిర్వహిస్తే అక్కడకి వెళ్లితే అవగాహన కల్పించి పరీక్షలు నిర్వహి ంచి మందులు అందజేస్తారని తెలిపారు. ఈ ర్యాలీలో సభ్యులు మహేందర్ రెడ్డి, బానాల లక్ష్మీనారాయణ, మల్లయ్య, అమ్మనగంటి శ్రీనివాస్, కిష్టయ్య, టీ. శ్రీనివాస్, హర్షిత్ రెడ్డి, రాజయ్య, లింగమూర్తి, నర్సింగరావు, సమ్మయ్య, మంజుల, రజిత, బాలవికాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

**- గని మేనేజర్ పాపయ్య**



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఓసీపీ-1 గని మేనేజర్ పాపయ్య అన్నారు. ఈ నెలాఖరున పదవీ విరమణ పొందుతున్న డిప్యూటీ సూపరింటెండెంట్ నిడదవోలు నాగరాజు దంపతులను ఆదివారము ఓసీపీ-1 ప్రాజెక్టు కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో ఘనంగా పూలమాల, శాలువాలతో సత్కరించారు. కార్యాలయ సిబ్బంది ఏర్పాటుచేసిన పదవి విరమణ సన్మాన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, వారు సింగరేణిలో చేరి 36 సంవత్సరాలు కాలం పాటు సేవలందించిన కాలంలో సౌమ్యులుగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. వీరు ఓసిపి-1 వెల్ఫేర్ సెక్షన్‌లో సీనియర్ క్లర్క్‌గా తమ విధి నిర్వహణలో కార్యాలయ పనుల కోసం వచ్చిన ఉద్యోగులకు ఓపికగా సమాధానం ఇస్తూ పనిచేసిన తీరు, చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. వారి పదవి విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాలరీ ఇంజనీర్ జి.ఎస్ నజీర్ అహమ్మద్, ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గద్దం తిరుపతి యాదవ్, టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, గని సంక్షేమ అధికారి సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.


## శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా మహాఛండీరూపం

**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 ప్రాజెక్టు సైట్ కార్యాలయం ఆవరణలోని మైసమ్మ దేవాలయంలో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవంలో ఏడవ రోజు మహా చండీరూపంలో అమ్మవారు దర్శనమిచ్చిందన్నారు. ఉదయం ఆలయ పూజారి కాందూరి శ్రీనివాసాచార్యులు అమ్మవారికి పంచామృతం, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, గణపతి పూజ నవగ్రహ పూజ, మహా చండీ అష్టోత్తరాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ లో నేత్రపర్వంగా 'సద్దుల సంబురం'

○ ఆట పాటలతో ఆడిపాడిన మహిళలు, యువతులు ○ పూల సింగిడితో మురిసిపోయిన పట్టణం, పల్లెలు

○ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్



**హుజూరాబాద్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రతీకకు అద్దం పట్టే సద్దుల బతుకమ్మ సందర్భంగా హుజూరాబాద్ పట్టణం, మండలంలోని పల్లెలు పూల సింగిడితో మురిసిపోయాయి. రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో.. ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ తీరొక్క పాటలతో ఊరూవాడ మార్మోగింది. హుజూరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళలు, యువతులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను భక్తిశ్రద్ధలతో కొలిచారు.పూజల అనంతరం సాయంత్రం బతుకమ్మ ఆట స్థలాలు, కూడళ్ల, ఆలయాల వద్దకు చేరుకొని బతుకమ్మల చుట్టూ వలయాకారంలో తిరుగుతూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. బియ్యపు పిండితో తయారుచేసిన నైవేధ్యాన్ని బతుకమ్మకు సమర్పించారు. అనంతరం సమీపంలోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. హుజూరాబాద్ బతుకమ్మ సౌళ్ల వద్ద జరిగిన బతుకమ్మ సంబరాలలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని బతుకమ్మ పండుగ యొక్క గొప్పతనాన్ని తెలియజేసి మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తల్లి మరణం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ రేకుల పల్లి భూపతి రెడ్డి కి మాతృ వియోగం కలిగింది. రూరల్ ఎమ్మెల్యే మాతృ మూర్తి రేకుల పల్లి లక్ష్మి నర్సమ్మ (93) సోమవారం మధ్యాహ్నం అనారోగ్యంతో ఎమ్మెల్యే నివాసంలోనే మరణించారు. నిజామాబాద్ రూరల్ మండలం జలాల్ పూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబం రాజారెడ్డి, లక్ష్మి నర్సమ్మలకు ఏడుగురు సంతానం. అందులో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి చివరి వారు. భూపతిరెడ్డి తండ్రి రాజారెడ్డి 1994 లో చనిపోయారు. వృద్ధాప్య సమస్యలు అనారోగ్యం కారణంగా లక్ష్మి నర్సమ్మ గతకొంత కాలంగా భూపతి రెడ్డి నివాసంలోనే చికిత్స పొందుతుండగా చనిపోయారు. జిల్లా కేంద్రంలోని గూపన్ పల్లి వైకుంతధామంలో లక్ష్మి నర్సమ్మ అంత్యక్రియలు మంగళవారం నిర్వహించనున్నట్టు తెలిసింది.

## పెద్దపల్లి మండలం లో(30) గ్రామ పంచాయతీలకు (సర్పంచ్ ల) ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేసిన ఎన్నికల కమిషన్

**పెద్దపల్లి,సెప్టెంబర్ 29(జనంసాక్షి)**

) అందుగులపల్లి (ఎస్సీ జనరల్)
2) అప్పన్నపేట (జనరల్)
3) భోజన్నపేట (ఎస్సీ మహిళ)
4) బొంపల్లి (బిసి మహిళ)
5) బ్రాహ్మణ పల్లి (జనరల్ మహిళ)
6) చీకురాయి (జనరల్)
7) దేవునిపల్లి (బీసీ మహిళ)
8) గోపయ పల్లె (జనరల్)
9) గౌ రెడ్డి పేట (బీసీ జనరల్)
10) గుర్రంపల్లి (బీసీ జనరల్)
11) హనుమంతుని పేట (బీసీ మహిళ)
12) కనగర్తి(బీసీ జనరల్)
13) కాపువులపల్లి(జనరల్)
14) కాసులపల్లి (ఎస్సీ జనరల్)
15) కొత్తపల్లి (ఎస్సీ మహిళ)
16) కురుమ పల్లి (బీసీ మహిళ)
17) మారేడు గోండ (జనరల్ మహిళ)
18) మూలసాల (ఎస్సీ మహిళ).
19) ముత్తారం (బీసీ మహిళ)
20) నిమ్మనపల్లి (బీసీ జనరల్)
21) నిట్టూరు (జనరల్ మహిళ)
22) పాలితం(జనరల్)
23) పెద్దబొంకూర్ (ఎస్సీ జనరల్)
24) పెద్దకల్వల (బీసీ మహిళ)
25) రాఘవపూర్ (జనరల్ మహిళ)
26) రాగినేడు (బీసీ జనరల్)
27) రాంపల్లి (బీసీ జనరల్)
28) రంగాపూర్ (జనరల్)
29) సబితం (జనరల్ మహిళ)
30) తురకల మద్దికుంట (బీసీ జనరల్).

## పెద్దపల్లి మండలంలోని (17) - స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

**పెద్దపల్లి,సెప్టెంబర్ 29(జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న ఉత్కంఠతకు ఎన్నికల కమిషన్ తెరతీసింది.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. ముందుగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు, తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం నిర్ణయించింది. మొత్తం మూడు దశల్లో ఎలక్షన్స్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని స్టేట్ ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలి విడత పోలింగ్, అక్టోబర్ 27న రెండో విడత పోలింగ్ ఉంటుందనీ తెలిపింది. పెద్దపల్లి మండలంలో

**17) ఎంపిటిసి స్థానాలు..**

1) కొత్తపల్లి (ఎస్సీ మహిళ) 2) పెద్దబొంకూర్ (ఎస్సీ జనరల్) 3) మూలసాల (ఎస్సీ జనరల్) 4) అందుగుల పల్లె(బీసీ మహిళ)5) మారేడు గోండ(బీసీ మహిళ)6) బొంపల్లి (బిసి మహిళ) 7) రాగినేడు (బీసీ జనరల్) 8) హనుమంతుని పేట బీసీ జనరల్) 9) తురకల మద్దికుంట (బీసీ జనరల్)10) పెద్దకల్వల (బీసీ జనరల్) 11) రాఘవపూర్ (మహిళా జనరల్) 12) రంగాపూర్ (మహిళా జనరల్) 13) నిట్టూరు (మహిళా జనరల్)14) అప్పన్నపేట (జనరల్)15) భోజన్నపేట (జనరల్) 16) గౌరెడ్డి పేట (జనరల్) 17) పాలితం (జనరల్) ఈ స్థానాలలో పోటీ చేసేందుకు ఆశా బావులు ఎదురుచూస్తున్న సమయం ఆసన్నమైందనీ పలువురు అభ్యర్థులు అనుకుంటున్నారు.

# ఆర్చరీ ఛాంపియన్ చికిత మహిళలందరికి రోల్ మోడల్




## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

**పెద్దపల్లి,సెప్టెంబర్ 29(జనంసాక్షి) :** కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా (అండర్-21 విభాగం) ఫైనల్ మ్యాచ్ లో కొరియాకు చెందిన పార్క్ యెరిన్ పై గెలుపొంది వరల్డ్ ఛాంపియన్ గా నిలిచి భారతదేశ ఖ్యాతిని చాటుతూ తెలంగాణ కీర్తి పతాకం ఎగరేసిన పెద్దపల్లికి చెందిన తానపర్తి చికిత బీజేపీ టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో నికిత ప్రదర్శించిన ప్రతిభను ఎమ్మెల్సీ మల్క కొమురయ్యకు వివరించారు. ఆర్చరీ పోటీల్లో నిఖిత అసాధారణమైన ప్రతిభ, అచంచలమైన విశ్వాసంతో విజయం సాధించి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచి దేశానికి, తెలంగాణకు గర్వకారణంగా నిలిచారని ఎమ్మెల్సీ ప్రశంసించారు.చికిత సాధించిన ఈ విజయం మహిళల ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదలకు నిదర్శనమన్నారు.ఈ విజయం కేవలం చికిత ఒక్కరిదే కాదు, ఇది దేశం గర్వించదగ్గ విషయం అని కొనియాడుతూ చికితకు ఎమ్మెల్సీ మల్క కొమురయ్య లక్ష రూపాయలను ఆర్థికసాయం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆడబిడ్డ క్రీడల్లో రాణించడానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ చికితలోని ప్రతిభను వెలికితీయడానికి తోడ్పడిన ఆమె తల్లిదండ్రులను ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అభినందించారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలోని తూచా తప్పకుండా పాటించాలి

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**






**పెద్దపల్లి,సెప్టెంబర్ 29 (జనంసాక్షి) :** ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలోని తూచా తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు.సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,డిసిపి కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.2 విడతలలో స్థానిక సంస్థల,2 విడుతలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలు లోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం 24 గంటలు, 48 గంటలు, 72 గంటల లోపు తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలని అన్నారు.బ్యాలెట్ బాక్స్ పోలింగ్ పర్సనల్ ట్రైనింగ్స్ సరిపోయేంత మెటీరియల్ అన్ని సరిగా చూసుకోవాలని తెలిపి ఉన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్,డి.పి.ఓ.వీర బుచ్చయ్య, ఆర్డీవో పెద్దపల్లి గంగయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ తొమ్మిదో రోజు - సద్దుల బతుకమ్మ

**ముస్తాబాద్ సిస్టెంబరు 29 (జనం సాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని పోతుగల్, ఆవునూర్ గూడెం, బదనకల్, రామలక్ష్మపల్లె, తుర్కపల్లి, మోహిని కుంట, వెంకట్రావు పల్లె, గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా మహిళలు పాల్గొని పాటలు పాడుతూ చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పంచాయతీ కార్యదర్శులు దగ్గరుండి ఏర్పాట్లు చేశారు.

## మానాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**రుద్రంగి సెప్టెంబర్ 29( జనం సాక్షి)**
రుద్రంగి మండల కేంద్రంలోని మానాలలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా పేర్చి అందులో గౌరమ్మ ను నిలిపి, నూతన వస్త్రాలు ధరించి వాడవాడలా బతుకమ్మ ఆడుతూ... ఊరేగింపుగా వెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది నిమజ్జన ప్రాంతంలో లైట్లు ఏర్పాటు చేసి మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. మానాల మాజీ సర్పంచ్ అల్లూరి మానస బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మానాల వాసులకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మహిళలు ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివశంకర్ వరప్రసాద్ ను సన్మానించిన జిఎం లలిత్ కుమార్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
ఇటీవలే ప్రకటించిన గ్రూప్.1 ఫలితాలలో సింగరేణి ఉద్యోగి ఆర్జి. త్రీలో ఈ పి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న తుంగపిండి ఆనంద్, కుమారుడు శివశంకర వరప్రసాద్ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ గా మంచిర్యాల జిల్లాలో పోస్టింగ్ పొందారు. శివశంకర్ వరప్రసాద్ ను ఆర్జీ1 జిఎం డి.లలిత్ కుమార్ శాలువాతో సత్కరించారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు ఉన్నత స్థానాలకు వెళ్లినట్లయితే వాళ్ల తల్లిదండ్రులకు.. సింగరేణికి కూడా గర్వకారణం అని అన్నారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు కష్టపడి చదివి మంచి ఉన్నత స్థానాలకు వెళ్లాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అధికారులు రవీందర్ రెడ్డి, వీరారెడ్డి, మల్లేష్, రమేష్ కుమార్, మల్లేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



బోధన్ పట్టణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పాటలతో ఆడుతూ పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మెప్మా టీపంసీ శ్రీనివాస్, పట్టణ సమాఖ్య అధ్యక్షులు, సంఘాల సభ్యులు, సమాఖ్యల అర్పీలు సురేఖ, కనకమ్మ, రేఖ, లావణ్య, వాణి, సౌమ్య, శారద, నీలిమ, ఆదిలక్ష్మి, శకుంతల, సునీత మొదలైనవారు పాల్గొన్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

నిజాంసాగర్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి)
నిజం సాగర్ మండలంలోని పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగను ఆయా గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి ఆడపడుచులు రంగు రంగుల పూలను సేకరించి బతుకమ్మలను అందంగా ముస్తాబు చేశారు. సాయంత్రం తమ తమ గల్లీ కూడాలలో ఆటపాటలతో బతుకమ్మలు ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామంలోని ఊర చెరువు లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నిజం సాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సాంప్రదాయ పండుగలో బతుకమ్మ పండుగ ఎంతో విశిష్టమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజంసాగర్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ డిఈ.గిరి పదవి విరమణ సన్మాన మహోత్సవంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి,మాజీ సర్పంచులు

**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 29 జనం సాక్షి**
పంచాయతీ రాజ్ డిఈ.గిరిధర్ పదవి విరమణ సన్మాన మహోత్సవం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో నిర్వహించగా అట్టి కార్యక్రమంలో నాగిరెడ్డిపేట మండలం మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి,మరియు మండలంలోని మాసానిపల్లి,గోలీలింగాల,జలాల్పూర్,జప్తి జాన్కంపల్లి,నాగిరెడ్డిపేట లింగంపల్లి గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటీసీలు పాల్గొని పంచాయతీ రాజ్ డిఈ.పదవి విరమణ పొందుతున్న గిరినీ పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజి జడ్పీటీసీ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ డిఈ.గిరిధర్, సేవలు మరువలేనివని కొనియాడారు డిఈ.గిరిధర్ గారు ఎక్కడున్నా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కొనియాడారు.డిఈ.గిరిధర్ హయాంలో నాగిరెడ్డిపేట మండలంలోని గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో దూసుకెళ్లాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ధారబోయిన కృష్ణ,దేశబోయిన సాయిలు,రాజు,బిట్ల మురళి,చెట్టుకింద శ్రీనివాస్,వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిటిసిలు దేవి సింగ్,సంతోష్ గౌడ్,సొసైటీ డైరెక్టర్ కిషన్ నాయక్,మిషన్ భగీరథ ఏఈ.వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.





## సహకార సంఘం రైతుల కోసమే

### బీర్కూర్ సోసైటీ చైర్మన్ ఇంగు రాములు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :**
సహకార సంఘం ఉన్నది కేవలం రైతుల కోసమేనని, సోసైటీ నిధులను దుర్వినియోగం చేస్తే ఊరుకోనని బీర్కూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇంగు రాములు పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభను సోమవారం నిర్వహించారు. ఈ సందర్బంగా రైతులకు సహకార సంఘం కార్యదర్శి విఠల్ కు వాగ్వాదం జరిగింది. సోసైటీ నుండి ప్రతీ ఏటా కట్టే ఇన్కమ్ టాక్స్ డబ్బుల విషయంలో కార్యదర్శి నిర్లక్ష్యం చేశారని, దీంతో 65 వేల రూపాయలతో పోయే సోసైటీ సొమ్ము 3 లక్షల 15 వేల రూపాయలు కట్టాల్సి వచ్చిందని రైతులు విమర్శలు గుప్పించారు. తదనంతరం తాను చెల్లించిన ఐ టీ కి సంబందించిన రసీదులను చూపించడంతో రైతులు శాంతించారు. సోసైటీ రైతుల విషయంలో కార్యదర్శి దురుసుగా ప్రవర్తించరాదని కొంతమంది రైతులు పేర్కొనడంతో రైతులు దానికి ఏకీభవించారు. అనంతరం సోసైటీ చైర్మన్ మాట్లాడుతూ సోసైటీ పాలకవర్గం కానీ, సిబ్బంది కానీ ఇప్పటి వరకు ఉన్న పద్ధతిని మార్చుకోవాలని అన్నారు. సహకార సంఘం ఉన్నది రైతుల కోసమే అన్న విధానాన్ని గుర్తించాలని అన్నారు. ఇప్పటి నుండి రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా రైతులు తన ద్రుష్టికి తీసుకొని రావాలన్నారు. అదేవిదంగా ఈ సారి వరి ధాన్యం కొనుగోలు విషయంలో ప్రణాళికాబద్ధంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, నాయకులు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**గాంధారి సెప్టెంబర్ 29 (జనం సాక్షి)**



కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలోని అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు ఒకేసి పువ్వు వేసి చందమామ ఒక్క జాములయ్య మామ, బతుకమ్మ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో, ప్రతి ఇంటింటి ఆడపడుచులు ప్రతి వాడ వాడలో సద్దుల బతుకమ్మ సంబరాలు జరుపుకుంటూ భారీ ఎత్తున బతుకమ్మ సంబరాలలో ఆటపాటలతో వైభవ జరిపారు. గ్రామ సెక్రెటరీ నాగరాజ్, సిబ్బంది, పోలీస్ బృందం, ఫైర్ స్టేషన్ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామ ప్రజలు మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

# సొసైటీలో జరిగిన మహాజనసభ... యూరియా కావాలని తీర్మానం

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 29 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సోమవారం అధ్యక్షులు కే. హన్మంత్ రెడ్డి అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి సందీప్ సొసైటీ జమ ఖర్చులు తెలియజేశారు. 51 మంది నూతన సభ్యులకు 2,55,6000 రూపాయలు స్వల్పకాలిక రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. యాసంగిలో కొనుగోలు చేసిన సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ విడుదల చేయాలని, సంఘానికి కావాల్సినంత యూరియా పంపాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కే. హన్మంత్ రెడ్డి, సొసైటీ కార్యదర్శి సందీప్, డైరెక్టర్లు బంతిలాల్, దస్తా రెడ్డి, హన్మయ్య, సిబ్బంది, సంఘ సభ్యులు ఉన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు మోగిన నగారా..

## యువత ముందడుగు

## ఎంపీటీసీ, జెడ్పీటిసి, టికెట్ల కోసం ఆశావహుల ఆరాటాలు షురూ

**బిచ్కుంద సెప్టెంబర్ (జనంసాక్షి)** ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ నగారా మోగించింది ముందుగా ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎన్నికలు జరుగుతాయని తెలిపింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు పార్టీల పరంగా టికెట్లు అవసరం. కాగా ఈ ఎన్నికల కోసం ఆశావాహులు ఆరాటాలు షురూ చేశారు. జుక్కల్ నియోజకవర్గంలో వివిధ మండలాల్లో జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో త్రిముఖ పోటీలు జరగనున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ అలాగే ప్రతిపక్షాలైన బిఆర్ఎస్, బిజెపి, పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ జరగనున్నాయి. ఆయా పార్టీల టికెట్ల కోసం ముమ్మర చర్చలు ప్రారంభించారు. రిజర్వేషన్ల ప్రకారం ఎంపీటీసీ జెడ్పిటిసిల టికెట్లకు ఆయా పార్టీలలో నాయకులు హైకమాండ్ దగ్గర ముమ్మర ప్రయత్నాల కోసం పరుగులు తీస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ ఎన్నికలకు యువత ముందడుగు వేసేందుకు సన్నద్ధులై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. గతంలో అవకాశం ఇచ్చి మోసపోయామని, గ్రామాలు అభివృద్ధి కాలేదని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా స్థానిక సంస్థలు ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ నగర మోగించడంతో ఎక్కడ చూసినా ఎన్నికల చర్చలే వినబడుతున్నాయి.



# ప్రభుత్వ ఆదేశాలతో జంబి హనుమాన్ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

ఆర్మూర్, సెప్టెంబర్ 29 ( జనం సాక్షి): ప్రభుత్వ ఆదేశాల మేరకు జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గా రేగుల సత్యనారాయణ,డైరెక్టర్ నూతుల నారాయణరెడ్డి,దొండి రమణ జంగిడి భోజన్న,చిట్యాల నవీన్ ఎక్స్ అఫీషియల్ సభ్యునిగా ఆలయ పూజారి నంద కిషోర్ లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఆర్మూర్ పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఆలయ కమిటీ పాలకవర్గాన్ని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ పరిశీలకురాలు కమల ప్రతిజ్ఞ చేయించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని దేవాదాయ శాఖ ఈవో రవీందర్ పూలమాలలు శాలువాతో సత్కరించి, ప్రభుత్వ ఉత్తర్వులను అందజేశారు. నూతన చైర్మన్ గా ఎన్నికైన రేగుళ్ల సత్యనారాయణ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అయ్యప్ప శ్రీనివాస్,పండిత్ పవన్,పిసిసి మాజీ కార్యదర్శి ఖాందేశ్ శ్రీనివాస్,కాట్ పెల్లి వెంకట్ రెడ్డి, రేగుల్ల గంగా ప్రసాద్ లు శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి సూచనలతో ఆలయ అభివృద్ధికి తోడ్పాటున అందిస్తామని చెప్పారు. కార్యవర్గ ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మి హనుమాన్ ఆలయ జూనియర్ అసిస్టెంట్ హరిత రాణి, గోపి తదితరులు పాల్గొన్నారు.





మెట్ పల్లి పట్టణంలోని రాంనగర్ గరుడ సేన యూత్, మున్నూరు కాపు యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అమ్మ వారి కరుణ కటాక్షం ప్రజలందరి పైన ఉండాలని తెలిపారు.



ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో
దుర్గా అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తన్నీరు బాపురావు



## డాక్టరేట్ పట్టా పొందిన భారతి

ముస్తాబాద్ సెప్టెంబర్ 29 (జనం సాక్షి): ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన వెంకట భారతి వెంకట మల్లయ్య – ఎల్లవ్వ దంపతుల కూతురు ఉస్మానియా విశ్వవిద్యాలయం మధుమేహం ( డయాబెటిస్ ) పై లోతైన పరిశోధనల నిర్వహించి, పీహెచ్డీ పూర్తి చేసి, డాక్టరేట్ పట్టా పొందిందిన సందర్భంగా గ్రామ ప్రజలు అభినందించారు.

## ఇటీవల ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ కార్యావర్గాన్ని ఘనంగా సన్మానించిన రాష్ట్ర సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి

వీణవంక సెప్టెంబర్ 29 (జనం సాక్షి) వీణవంక మండల నూతన టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఇటీవల నూతనంగా ఎన్నుకోగా వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి సోమవారం రోజున వీణవంక ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవగా అనంతరం పరిపాటి రవీందర్ రెడ్డి వారిని ఘనంగా శాలువాతో సన్మానించారు.వారి వెంట తిప్పని ప్రశాంత్ గౌడ్,ఓల్లాల శ్రీకాంత్ గౌడ్,రాపర్తి శ్రీనివాస్ గౌడ్,గజ్జల శ్రీకాంత్ తోపాటు తదితరుల పాల్గొన్నారు.



# సొస్సైటి మహాజన సభలు

పిట్లం సెప్టెంబర్,29(జనం సాక్షి) పిట్లం మండల పరిధిలోని రాంపూర్,తిమ్మనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో సోమవారం మహాజన సభలు నిర్వహించినట్లు సొసైటి సెక్రటరీలు తెలిపారు.చిల్లర్గి సొసైటి పరిధిలోని రాంపూర్ హెడ్ క్వార్టర్ లో చైర్మన్ ఒంటరి శపథం రెడ్డి అధ్యక్షతన మహాజన సభ ఏర్పాటు చేశారు.ఈసభలో సెక్రటరీ సంతోష్ రెడ్డి జమ ఖర్చుల పట్టికను చదివి వినిపించారు. అలాగే కర్షక్ రైతు పథకం ద్వారా సహకార బ్యాంకు నుండి ప్రతి రైతుకు ఎకరానికి 2లక్షల ఋణం,6నెలలకు ఒకసారి వాయిద,రూపాయి మిత్తి ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.అలాగే తిమ్మనగర్ సొసైటీ పరిధిలో చైర్మన్ సాయిరెడ్డి అధ్యక్షతన మహాజన సభను ఏర్పాటు చేశారు.ఈ సభలో జమ ఖర్చులు,పలు పనులకు తీర్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు,రైతులు పాల్గొన్నారు.



## ఎడపల్లిలో మెగా హెల్త్ క్యాంప్

**ఎడపల్లి, సెప్టెంబర్ 29 ( జనంసాక్షి ) :** ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో మెగా హెల్త్ క్యాంపును వైద్యాధికారులు నిర్వహించారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు 9 మంది నిపుణులైన డాక్టర్లతో కలిసి మెగా క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్, గైనకాలజీ, డెర్మటాలజీ, సైకియాట్రీ, ఈఎంటీ, ఆప్తాల్మాజీ, డెంటల్ స్పెషాలిటీలు పాల్గొన్నారు. శిబిరంలో మొత్తం 264 హాజరు కాగా 60 మంది పురుషులు, 160 మంది మహిళలు 44 మంది పిల్లల వయస్సు గలవారు శిబిరంలో సేవలను ఉపయోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వినీత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# హుజురాబాద్ విద్యార్థిని రెబాలా సయ్యద్..

## ఢిల్లీలోని ప్రతిష్టాత్మక సంస్థ ఐసిఎంఎఐ కోర్సు లో ఉత్తీర్ణత

- ఐసిఎంఎ ఐకోర్సు పూర్తిచేసిన రియాజుద్దీన్ కుమార్తె రెబాలా సయ్యద్
- రెబాలా కు అభినందనల వెల్లువ




హుజురాబాద్, సెప్టెంబర్ 29 (జనం సాక్షి): హుజురాబాద్ పట్టణంలోని మామిండ్ల వాడకు చెందిన సయ్యద్ రియాజుద్దీన్ కుమార్తె రెబాలా సయ్యద్ అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయిలో జరిగే "ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా" (ఐ సి ఎం ఎ ఐ) ఉత్తీర్ణురాలైంది. రెబాలా హైదరాబాదులో విద్యాభ్యాసం పూర్తి చేసింది. డిగ్రీ అనంతరం ఢిల్లీలో నాలుగేళ్ల ఐ సి ఎం ఎ ఐ కోర్సు చదివింది. ఇందులో సీఎంఏ ఫౌండేషన్ కోర్స్ ఒక ఏడాది, సీఎంఏ ఇంటర్మీడియట్ ఒక ఏడాది, సీఎంఏ ఫైనల్ రెండు సంవత్సరాలు ఉంటుంది. ఈ పరీక్షలకు హాజరు కావడం అంటే సాహసం చేయడమే. ఈ పరీక్ష అత్యంత కఠినంగా ఉంటుంది. ఈ పరీక్ష లో కేవలం అతి తక్కువ మంది ఉత్తీర్ణులవుతారు. అంటే పరీక్షలకు హాజరైన వారిలో కేవలం 20% మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించగలుగుతారు. ఈ అరుదైన ప్రతిష్టాత్మక కోర్సు పూర్తి చేసిన వారికి.. మల్టీ నేషనల్ కంపెనీలలో ఉన్నతమైన అవకాశాలు లభిస్తాయి. ప్రసిద్ధ కంపెనీలలో అవకాశాలు దక్కనున్నాయి. చార్టెడ్ అకౌంటెన్సీ కంటే.. అత్యున్నతమైన కోర్సుగా దీన్ని భావిస్తారు. రెబాలా రోజుకు 16 గంటలు చదివి ఐ సి ఎం ఎ ఐ ఉత్తీర్ణురాలైంది. ఇటీవలే ఐ సి ఎం ఎ ఐ లో జరిగిన కాన్వోకేషన్ లో పట్టాను అందుకుంది.

రెబాలా తండ్రి సయ్యద్ రియాజుద్దీన్ సెక్రటేరియట్ లో ఉద్యోగిగా సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నారు. రెబాలా తాత, రియాజ్ తండ్రి దివంగత సయ్యద్ గౌసొద్దీన్ స్థానిక మండల పరిషత్ (పూర్వ బ్లాక్ కార్యాలయం)లో పనిచేసేవారు. అలాగే వ్యాపారవేత్తగా కూడా అందరికీ సుపరిచితులు. రెబెలా బాబాయ్ గయాసుద్దీన్ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేసే ఉద్యోగ విరమణ పొందారు. మరో బాబాయ్ ఫయాజ్ వ్యాపారవేత్తగా ఉన్నారు. రెబాలా పదోతరగతి వరకు హైదరాబాదు అబిడ్స్ లోని రోసరీ కాన్వెంట్ హై స్కూల్లో, ఇంటర్మీడియట్ హైదరాబాద్ నారాయణగూడ లోని తపస్యా కాలేజ్ ఆఫ్ కామర్స్ లో డిగ్రీ లో బీకాం కోర్సు నారాయణగూడ లోని వెంకటేశ్వర కామర్స్ డిగ్రీ కళాశాల పూర్తి చేసింది. ప్రస్తుతం ఢిల్లీలోని ఐ సి ఎం ఎ ఐ పరీక్ష ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. కాగా దేశంలోనే ప్రతిష్టాత్మక సంస్థలో ఐ సి ఎం ఏ ఐ ఉత్తీర్ణత పొందిన రెబాలా ను హుజురాబాద్ కు చెందిన రియాజ్ మిత్రులు, శ్రేయోభిలాషులు, స్థానిక డాక్టర్లు, న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, వ్యాపారులు అభినందిస్తున్నారు.

## ప్రజల దాహాన్ని తీర్చిన కాంగ్రెస్ పార్టీ..

**గంభీరావుపేట సెప్టెంబర్ 29 (జనం సాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలో కేకే మహేందర్ రెడ్డి అండ తో ప్రజల దాహాన్ని తీర్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ, మండల కేంద్రంలోని హనుమాన్ నగర్, సీతారాం బ్రదర్, బ్రాహ్మణ వీధి, ప్రజలకు తాగడానికి త్రాగునీరు ఇబ్బంది పడుతున్నారని చెప్పడంతో కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగ, జిల్లా కలెక్టర్ ఆదేశించి జెడ్పీ నిధులతో నాలుగు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేశారు, ఈ నిధులతో మూడు కొత్త బోరు మోటార్, వేసి బిగించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్, పెద్దవేని మల్లయ్య బాలయ్య, బంగ్లా రాజు, రమేష్, నాంపల్లి ప్రసాద్, పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎం హరిత



**రాజన్న సిరిసిల్లబ్యూరో, సెప్టెంబర్ 29. (జనంసాక్షి).** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా ఎం .హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏఓ రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన.. సద్దుల బతుకమ్మ సంబరాలు..

**గంభీరావుపేట సెప్టెంబర్ 29( జనం సాక్షి):** తెలంగాణ ఆడ బిడ్డల పండుగ బతుకమ్మ.. ప్రపంచంలో ఎక్కడా మహిళలకంటూ ప్రత్యేక పండుగ లేదు. కానీ తెలంగాణ అతివలకు బతుకమ్మ ఆ లోటును పూడ్చింది. తీరొక్క పువ్వును తీసుకొచ్చి అందంగా బతుకమ్మ పేర్చి ఆడపడచులు ఆడిపాడే వేడుక ఇది. ఎంగిలిపూలతో మొదలయ్యే బతుకమ్మ సంబురం తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తోంది. సోమవారం రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా నేలపై పూల సింగిడి విరిసింది. తీరొక్క చెట్టుకు పూసిన పూలతో అక్కాచెల్లెళ్లు పేర్చిన బతుకమ్మలతో వాకిళ్లు కొత్తశోభను సంతరించుకున్నాయి. ఆడ బిడ్డల బతుకమ్మ ఆటతో ఊరువాడ సందడిగా మారాయి. మహిళలు గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. తొమ్మిది రోజులు కొలిచిన గౌరమ్మను రాత్రి వేళ నీటిలో నిమజ్జనం చేశారు. అనంతరం పసుపు, గంధాలు పూసుకుని మహిళలు సత్తుపిండి వాయినం ఇచ్చి పుచ్చుకున్నారు. ఏడాదంతా తమ బతుకును చల్లగా చూడాలని గంగమ్మ ఒడికి చేరిన గౌరమ్మను వేడుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా జంభీరావుపేట మండలంలోని అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున మహిళలు బతకమ్మ ఆటలు ఆడారు. మండల కేంద్రాల్లో, ఆయా గ్రామాల్లో ప్రజలు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గంటల కొద్ది ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడి ఆడపడుచులు వారి యొక్క భక్తిని చాటుకున్నారు. చెరువు గట్లపైనా బతుకమ్మకు నివేదించిన ప్రసాదాన్ని పంచుకున్నారు. పల్లెల్లోని చెరువులన్నీ పూలవనంగా మారాయి. చెరువు గట్లన్నీ జన సంద్రంతో నిండాయి. అనంతరం పసుపు కుంకుమలు పంచుకున్నారు. వారు తెచ్చిన పులిహోర, మలీద ముద్దలను పంచుకున్నారు. వచ్చే సంవత్సరం మళ్లీ రావే బతుకమ్మ అని పాటలు పాడుతూ ఉత్సవాలు నిర్వహించారు.



# ప్రజావాణికి 40 ఫిర్యాదులు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 ఫిర్యాదులు అందాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పదవీ విరమణ చేస్తున్న ఎస్.ఐ కు సన్మానం:**
కలెక్టరేట్ లో విధులు నిర్వర్తిస్తూ ఈ నెల 30న పదవీ విరమణ చేస్తున్న పోలీస్ సబ్ ఇన్స్ పెక్టర్ ఎం.డీ.నసీరుద్దీన్ ను ఘనంగా సన్మానించారు. ఆయనను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పూల మాలలు, శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. నసీరుద్దీన్ అందించిన సేవలను కొనియాడారు.

## నూతన కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన రాజన్న ఆలయ ఈవో



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన హరిత ను సోమవారం రాజన్న ఆలయ ఈవో రమాదేవి కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవో ఆలయం తరపున శాలువాతో సన్మానించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు ఆమెకు ఆశీర్వచనం నిర్వహించారు.అనంతరం కలెక్టర్ ఆలయ అభివృద్ధి పనులపై,ప్రస్తుత పనులపై ఆరా తీశారు.

# ఆర్‌జీ-1 ఏరియాలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా ఆర్‌సిఓఏ క్లబ్‌లో సద్దుల బతుకమ్మ సంబురాలు అంగరంగా వైభవంగా..కన్నుల పండువగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, మనాలిఠాకూర్, ఆర్‌జీ-1 ఏరియా జీఎం డి.లలిత్‌కుమార్, ఆర్జీ.1 సేవా సమితి అధ్యక్షురాలు డి.అనిత-లలిత్‌కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ పండగను తెలంగాణ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేలా బతుకమ్మ పండగ వేడుకలను వైభవంగా నిర్వహించటం జరుగుతుందన్నారు.సింగరేణి వ్యాప్తంగా తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా 'సద్దుల బతుకమ్మ వేడుకలను' అన్నీ ఏరియాలలో ఇంత ఘనంగా నిర్వహించటం గొప్ప విషయం అని అన్నారు.ఈ బతుకమ్మ వేడుకలలో అందంగా అలంకరించి సంప్రదాయ బద్దంగా పేర్చిన బతుకమ్మలను ముఖ్యఅతిథుల చేతులమీదుగా బాహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి,ఏసీపీ మడత రమేష్, ఏండీ ముస్తఫా,కాంగ్రెస్ నాయకులు, ఏఐటియుసి నాయకులు రంగు శ్రీను,సిఎంఓఏఐ మల్లేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి,ఇతర అధికారులు రమేష్, చిలక శ్రీనివాస్, వేణు, శ్రావణ్, హనుమంతరావు, జితేంధర్ సింగ్, వరప్రసాద్ అధిక సంఖ్యలో మహిళలు, లేడిస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.






## యువ చాలెంజ్-2025 పురస్కారాన్ని అందుకున్న సాయిశ్రీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
'నీఫా' అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ సిల్వర్ జూబ్లీ-2025 ఉత్సవాల్లో భాగంగా భారతదేశంలోని యువతను సమాజ సేవకు ప్రోత్సహిస్తూ వారి సేవలను గుర్తించి ఎనిమిది వందల జిల్లాలలోని 1600 మంది యువతకు' యువ చాలెంజ్-2025' పురస్కారాన్ని అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ఇచ్చిన ప్రతిష్టాత్మక అవార్డును కన్నవేని సాయిశ్రీ పెద్దపల్లి జిల్లా నుండి అందుకున్నారు.తాను విద్యార్థి దశ నుండే జాతీయ సేవా పథకంలో ఉండి కళాశాలలో ప్రత్యేక శిబిరాలలో పాల్గొని సేవలందించారు.అదేవిధంగా సంకల్ప్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ గోదావరిఖని సంస్థకు జనరల్ సెక్రటరీగా పని చేస్తూ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న అందులో ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్‌కుమార్ చేతులమీదుగా సన్మానం పొందారు.స్వచ్ఛభారత్ మొక్కలు నాటే కార్యక్రమం ప్రజల ప్రభుత్వ పథకాల అవగాహన కల్పించారు.అదేవిధంగా వివిధ రాష్ట్రాల్లో జరిగిన మతసామరస్య,జాతీయ సమైక్యత శిబిరాలలో పాల్గొని సేవలందించినందుకు అవార్డు ఇవ్వడం జరిగింది.ఈ అవార్డు రావడంపట్ల తల్లిదండ్రులు,శ్రేయోభిలాషులు, మిత్రులు సాయిశ్రీని అభినందించారు.ఈ సందర్భంగా సాయిశ్రీ మాట్లాడుతూ తనకు అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని..ఇకముందు కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొని నా వంతు కర్తవ్యం నిర్వహిస్తానన్నారు.అభిమానించిన అందరికీ కృతజ్ఞతలు..ధన్యవాదములు తెలిపారు.



# వెళ్లిరావమ్మా బతుకమ్మ

- మల్లొచ్చే యేడాది మళ్లీ రావమ్మా..
- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**వేములవాడ (జనంసాక్షి):**
పోయిరా బతుకమ్మ.... మల్ల అచ్చే ఏడాది మళ్లీ రావమ్మా... అంటూ మహిళలు సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు అయ్యోరుపల్లి, నాంపల్లి తో పాటు వివిధ గ్రామాలలో తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. గ్రామాలలో మహిళలు రంగు రంగుల పూలు గునుగు, తంగేడు ,పట్టుకుచ్చు, బంతి, చామంతి పూలతో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో పేర్చి మొదట వివిధ కూడళ్ల వద్ద బతుకమ్మను ఆడారు. అనంతరం వాగుల వద్ద, బతుకమ్మ తెప్ప వద్దకు బారులు తీరి వాగులో ప్రవహిస్తున్న నీటితోపాటు తెప్పలో బతుకమ్మలను నిమజ్జనం చేసి పోయిరా గౌరమ్మ పోయిరా అంటూ పాటలు పాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. అంతకుముందు వారి ఇండ్లలో గౌరీ దేవిని పూజించిన ఆడపడుచులు పసుపు కుంకుమలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. సనాతనంగా వస్తున్న సాంప్రదాయంలో భాగంగా నిమజ్జనానికి తమ వెంట తెచ్చుకున్న పిండి పదార్థాలను ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకున్నారు. యువతుల దాండియా, కోలాటాలు, బతుకమ్మ పాటలతో చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మున్సిపల్ విలీన గ్రామాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## దుర్గాదేవి మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే మక్కాన్..

గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్‌ఠాకూర్ హిందూ యువ వాహిని ఆధ్వర్యంలో ఎన్టీపీసీ-కృష్ణానగర్‌లో ఏర్పాటు చేసిన శ్రీదుర్గాదేవి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ దుర్గామాత ఆశీర్వాదాలు అందుకుని, ఈ ప్రాంత ప్రజలకు సుఖసమృద్ధులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంలో దుర్గామాత పూజలు,సాంస్కృతిక కార్యక్రమాలు సమాజానికి ఐక్యతను, ధార్మిక విలువలను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ఈ పండుగల్లో పాల్గొని శుభకాంక్షలు అందుకోవాలని పిలుపునిచ్చారు.నవరాత్రులు భక్తి, శక్తి, సాంప్రదాయం, సాంస్కృతిక విలువలకు ప్రతీక అని,ఇలాంటి పూజలు సమాజంలో ఐక్యత, సత్సంకల్పం పెంపొందిస్తాయని అన్నారు.కృష్ణనగర్ ప్రాంతంలో భక్తులు ఎంతో విశ్వాసంతో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో హిందూ యువ వాహిని నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన బార్ కార్యవర్గం

**వేములవాడ, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):**
దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ దర్శనానికి విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తిని సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో బార్ కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, గుజే మనోహర్, కనికరపు శ్రీనివాస్, గుడిపల్లి మహేష్ తదితరులున్నారు.

## సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు కోసం కేంద్ర మంత్రికి వినతి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 29, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తాపి మేస్త్రీ సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజురూ చేయాలని ఆదివారం



రాత్రి కరీనంగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు రాజన్న సిరిసిల్లా జిల్లా మహిళా మోర్చ జిల్లా కార్యదర్శి బుర్క సంగీత వినతి పత్రం సమర్పించారు. మండల కేంద్రంలో బుర్క సంగీత సోమవారం మాట్లాడుతూ మండల కేంద్రంలోని తాపి మేస్త్రీ సంఘ భవన నిర్మాణానికి వినతి ఇవ్వగానే కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే స్పందించి తాపి మేస్త్రీలుగా అధిక శాతం దళిత బిడ్డలు ఉంటారని వారిని ఆదుకోవడం నా బాధ్యత అని తెలిపారన్నారు. నిధులు మంజురూ చేయడమే కాకుండా భవన నిర్మాణ శంఖుస్థాపనకు కూడ తాను స్వయంగా వస్తానని హామి ఇవ్వడం జరిగిందన్నారు. తాపి మేస్త్రీ భవన నిర్మాణానికి నిధులు మంజురూ చేస్తానని హామి ఇచ్చిన బండి సంజయ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, మండల అధ్యక్షులు రాంచంద్రరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. వినతి సమర్పించిన వారిలో దళిత నాయకులు జల్లి అశోక్, ఎనగందుల బాబు, ఎనగందుల రాజం, ఎనగందుల దేవయ్య, బుర్క వేణు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అన్ని స్థానల్లో విజయం సాధిస్తుంది

### బిఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ అందె సుభాష్

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 29, (జనంసాక్షి) : రాజన్న సిరిసిల్లా జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లా పరిషత్, మండల పరిషత్‌లను బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ ఘన విజయాలు సాధిస్తుందని బిఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ అందె సుభాష్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాజీ జడ్పిటిసి కార్యలయంలో సోమవారం అందె సుభాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే ప్రజలకు దూరమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దమనకాండను ప్రజలు గుర్తించి నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. మాయమాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 420 గ్యారంటిలు ఇచ్చి రేవంత్‌రెడ్డి గద్దెను ఎక్కడం జరిగిందన్నారు. ఇచ్చిన హామిలలో ఒక్కటి కూడ అమలు చేయలేదన్నారు. పెన్షన్లు పెంచుతామని మహిళాలను ఆదుకుంటామని మోసం చేశామన్నారు. రైతులను కూడ మోసం చేశాడన్నారు. ప్రజలందరు కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయారని ఇప్పుడైనా కాంగ్రెస్‌ను ఒడించి బిఆర్ఎస్‌ను గెలిపిస్తే అన్ని విధాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, అందుకోసం జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్‌లను ఘన మెజార్టితో గెలుపించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణరెడ్డి, నాయకులు నర్సింహరెడ్డి, బాలరాజు నర్సాగౌడ్, నమిలికొండ శ్రీనివాస్, మీసం రాజం, నేవూరి నర్సింహరెడ్డిలు పాల్గొన్నారు.

